వన సంరక్షణ సామాజిక బాధ్యత

చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

మొయినాబాద్, జూలై 18 : వన సంరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని కనకమామిడి గ్రామంలోని వెంకటేశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడం వలన భావితర పౌరులకు వన సంపదను ఇవ్వొచ్చని చెప్పారు. ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమాన్ని యజ్ఞంలా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కనకమామిడిలో జరిగిన వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలె యాదయ్య, విద్యార్థులు

విద్యార్థినికి ఘన సన్మానం

ఆరుట్లలో స్పందనను సన్మానిస్తున్న గ్రామస్తులు

మంచాల, జూలై 18 : మంచాల మండలం ఆరుట్ల గ్రామానికి చెందిన అనగల్ల స్పందన ట్రిపుల్ ఐటీలో సీటు సాధించడంతో గురువారం ఆరుట్ల గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు ఆమె ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....స్పందన ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ నేడు ట్రిపుల్ ఐటీలో సీటు సాధించడం గర్వించదగ్గ విషయం అన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్, అనగల్ల యాదయ్య, మార సురేశ్, మల్లేశ్, ప్రవీణ్, జగన్, కృష్ణ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

యాచారం, జూలై18: మండలంలోని మొగుళ్లవంపు, అయ్యవారిగూడ గ్రామాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ సందీప్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త సర్వీస్, కొత్త డీటీఆర్ చార్జింగ్ కారణంగా ఉదయం 11 నుంచి 11.30గంటల వరకు విద్యుత్‌ను నిలిపివేయనున్నట్లు తెలిపారు. అయ్యవారిగూడతో పాటుగా మండల పరిషత్ కార్యాలయం, యాచారం ఇండస్ట్రీస్, యాచారం కళాశాలలు, నక్కగుట్టతండాల్లో 11కేవీ ఫీడర్‌ను నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఆంజనేయులుగౌడ్

చేవెళ్ల రూరల్, జూలై 18 : బీజేపీ ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా చేవెళ్ల మండల పరిధి అల్లవాడ గ్రామానికి చెందిన ఆంజనేయులుగౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ శుక్రవారం ఆంజనేయులు గౌడ్‌కు నియామకపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, బీజేపీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శర్వలింగం, దేవుని ఎర్రవల్లి మాజీ సర్పంచ్ సామ మాణిక్యరెడ్డి పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

చేవెళ్లటౌన్, జూలై 18: పెండింగ్ స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు శ్రీనివాస్, అరుణ్ కుమార్ తెలిపారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో 8214 కోట్ల స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని రంగారెడ్డి జిల్లాలో దాదాపు రూ. 730 కోట్లు బకాయి ఉన్నాయని, ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల నాయకులు సమీర్, చందు, నిఖిల్, ఆదిత్య, సందీప్, మనీ, నవీన్, చరణ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ఆమనగల్లు, జూలై 18: మధ్యాహ్న భోజన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ ఏరియా కన్వీనర్ పెంటయ్య, కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు పద్మ డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ, మధ్యాహ్న భోజన కార్మికులు ఆమనగల్లు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు, కోడి గుడ్ల బిల్లులు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వారికి గౌరవ వేతనాన్ని రూ.10 వేలకు పెంచాలన్నారు. కార్యక్రమంలో గోజి, యాదమ్మ, కవిత, పార్వతమ్మ, భారతమ్మ, పెంటమ్మ, శంకరమ్మ, ఈశ్వరమ్మ, ఇందిరిమ్మ, అలివేలు, షఫియాబేగం, భాజాబీ పాల్గొన్నారు.

ఆశ వర్కర్లకు రూ.18వేల వేతనం ఇవ్వాలి

ఇబ్రహీంపట్నం : సరైన వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్న ఆశ వర్కర్లకు రూ.18వేల వేతనం అందజేయాలని ఆశ వర్కర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జయలక్ష్మి డిమాండ్ చేశారు. గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే

ఇబ్రహీంపట్నం : ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న ఆశ వర్కర్లు

ప్రజాభవన్ ఎదుట ధర్నా నిర్వహించిన అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణులు, బాలింతలకు సేవలందిస్తున్న ఆశ వర్కర్లకు సరైన వేతనం అందించాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించే విధంగా చొరవచూపుతామన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో సీఐటీయూ నాయకులు బ్రహ్మయ్య, బుగ్గరాములు, ఎల్లేశ్, చందూనాయక్, చంద్రకళ, మణమ్మ, సుకన్య, సునీత, మరియమ్మ ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

మున్సిపల్ చైర్మన్ నరేందర్

షాద్‌నగర్‌టౌన్, జూలై 18: వర్షాకాలం సందర్భంగా సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ అన్నారు. షాద్‌నగర్ మున్సిపాలిటీ 20వ వార్డులో మురుగుకాలువల నిర్మాణ పనులను పరిశీలించడంతో పాటు వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతను పాటించడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వర్షాలు కురిసినప్పుడు వర్షపునీరు నిల్వఉండకుండా చూసుకోవాలని, మురుగుకాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. వార్డుల్లో దోమలు, ఈగలు నివారించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

మురుగుకాలువ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్

ప్రతిఒక్కరికీ క్రమశిక్షణ అవసరం

కడ్తాల్, జూలై 18: విద్యార్థులు చెడు వ్యసనాలు, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సీఐ శివప్రసాద్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లోని విద్యార్థులకు యాంటీ డ్రగ్స్, చట్టాలు, సైబర్ నేరాలపై పోలీసులు నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి, ముఖ్యఅతిథిగా సీఐ హాజరై మాట్లాడారు. విద్యార్థులు చెడు వ్యసనాలు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఎవరైనా డ్రగ్స్‌కు బానిసలైతే జీవితం నాశనం అవుతుందని పేర్కొన్నారు. సెల్‌ఫోన్లు, సోషల్ మీడియాను పట్టించుకోవద్దని సూచించారు. మారుతున్న టెక్నాలజీని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు చట్టాలు, నేరాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే క్రమశిక్షణ కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

డిప్లొమా ఓరియంటేషన్ డే కార్యక్రమంలో మాట్లాడుతున్న కళాశాల చైర్మన్ పాండురంగారెడ్డి

ఇబ్రహీంపట్నంరూరల్, జూలై 18 : భవిష్యత్తు ప్రణాళిక కోసం విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని శ్రీదత్త ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ పాండురంగారెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని శేరిగూడ శ్రీదత్త ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం డిప్లొమా ఓరియంటేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ నూతన ఆవిష్కరణలతో విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. వీరిలో నైపుణ్యాలు వెలికి తీసేందుకు శ్రీదత్త కృషిచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పరమేశ్వర్, అకాడమిక్ డైరెక్టర్ అచ్యుతరావుతో పాటు ముక్రముద్దిన్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



పంచాయతీకి వీధి దీపాలు అందజేస్తున్న దాత దయాకర్

గ్రామాభివృద్ధికి కృషి చేస్తా

చేవెళ్ల రూరల్, జూలై 18 : గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ముందుకు సాగాలని రామన్నగూడ గ్రామానికి చెందిన యువకుడు పెద్దొళ్ల దయాకర్ అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల పరిధిలోని రామన్నగూడ గ్రామానికి పెద్దొళ్ల దయాకర్ వీధి దీపాలు అందించి, గ్రామ పంచాయతీ కార్మికుల జీతాలను చెల్లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీలు, రాజకీయాలకతీతంగా గ్రామంలో అభివృద్ధి జరుగాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నామని, గ్రామానికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, రామన్నగూడ మాజీ సర్పంచ్ ప్రభాకర్, మాజీ ఉప సర్పంచ్ సుదర్శన్ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

చేవెళ్లటౌన్, జూలై 18: విద్యుదాఘాతంతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన చేవెళ్లలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. బతుకుదెరువు నిమిత్తం వికారాబాద్ జిల్లా అనంతగిరి పల్లికి చెందిన ఉమ్మెంతల నాగేష్ (40) కుటుంబంతో చేవెళ్లకు వలస వచ్చాడు. చేవెళ్లలో ఓ ఇంట్లో ఎలక్ట్రికల్ పని చేస్తుండగా కరెంట్ షాక్ తగిలి మృతి చెందాడు. తంగడపల్లి గ్రామానికి చెందిన ఆలంపల్లి చంద్రయ్య భగత్ సింగ్ కాలనీలో కొత్తగా ఇళ్లు నిర్మించకుంటున్నాడు. ఆ ఇంట్లో ఎలక్ట్రిషియన్ నిమిత్తం కాంట్రాక్టు తీసుకున్నాడు. గత మూడు రోజుల నుంచి ఆ ఇంట్లో ఎలక్ట్రిషియన్ పనులు చేస్తున్నాడు. గురువారం ఉదయం 10గంటలకు విద్యుత్ షాక్ గురయ్యాడు. వెంటనే అప్రమత్తమై చేవెళ్ల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఇతడికి భార్య, ఓ బాబు, ఓ పాప ఉన్నారు. ఇతడు కొన్నేళ్లుగా చేవెళ్లలోని రంగారెడ్డి కాలనీలో నివాసం ఉంటూ చేవెళ్లలోనే ఎలక్ట్రిషియన్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మృతదేహాన్ని చేవెళ్ల ప్రభుత్వ దవాఖానకు తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. మృతుడి భార్య రాధ ఫిర్యాదు మేరకు చేవెళ్ల పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ముఖ్యమంత్రికి క్షీరాభిషేకం

పాల్గొన్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం, జూలై 18 : రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో రైతులకు పంటరుణాలు మాఫీ చేయటం సంతోషించదగ్గ విషయమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. గురువారం ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో రేవంత్‌రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే రంగారెడ్డి పాటు రైతులు, కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తా నుంచి ఉప్పరిగూడ రైతువేదిక వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు చిలుక మధు, గురునాథ్‌రెడ్డి, పాండురంగారెడ్డి పాల్గొన్నారు.

షాద్‌నగర్‌రూరల్ : పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చిత్రపటాలకు రైతులు, నాయకులు క్షీరాభిషేకం చేశారు.

కుక్కల బెడదను నివారించండి

చేవెళ్లటౌన్, జూలై 18 : వివిధ ప్రాంతాల్లో కుక్కల దాడిలో చాలామంది చిన్న పిల్లలు మరణించడం జరిగిందని బీజేపీ చేవెళ్ల అసెంబ్లీ కన్వీనర్ ప్రతాపరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి తెలిపారు. గురువారం చేవెళ్ల ఎంపీడీవో హిమా బిందుకు వినతి పత్రం అందజేశారు. చేవెళ్ల ప్రాంతంలో విచ్చలవిడిగా కుక్కలు ఉన్నాయని, వాటి నుంచి ప్రజలను రక్షించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, చేవెళ్ల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు అశోక్, చేవెళ్ల పట్టణ బీజేపీ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, చేవెళ్ల బీజేవైఎం ప్రధాన కార్యదర్శి మధుకర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు భాస్కర్ ఉన్నారు.

మూడు రోజులు ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో

మొయినాబాద్, జూలై 18 : రంగారెడ్డి జిల్లా ఫొటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగే ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్‌ను మొయినాబాద్ మండల పరిధిలోని చిలుకూరు బాలాజీ దేవాలయం వద్ద గురువారం ఆవిష్కరించారు. ఈ నెల 26, 27, 28 తేదీల్లో ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో కార్యక్రమం ఉంటుందని సంఘం జిల్లా అధ్యక్షుడు శివలింగంగౌడ్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన డిజిటల్, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎక్స్‌పోలో తెలుసుకోవచ్చు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్, కోశాధికారి మల్లేశ్, సభ్యులు విష్ణుగౌడ్, బాలు, రంజిత్‌గౌడ్, మహేశ్, శ్రీశైలం పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి కృషి

ఆలయ నిర్మాణానికి సిమెంట్ అందజేస్తున్న ఉప్పల చారిటబుల్ ట్రస్టు సభ్యులు

కడ్తాల్, జూలై 18: కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఉప్పల చారిటబుల్ ట్రస్టు అధినేత, చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ అన్నారు. కల్వకుర్తి మండల పరిధిలోని తర్నికల్ గ్రామంలో నూతనంగా చేపట్టిన ఆలయ నిర్మాణానికి, గురువారం ఉప్పల ట్రస్టు తరుపున 50 బస్తాల సిమెంట్‌ను వితరణ చేశారు. అలాగే ఆమనగల్లు మండల పరిధిలోని కోనాపూర్ గ్రామానికి చెందిన భిక్షపతి మృతి చెందగా, విషయం తెలుసుకున్న వెంకటేశ్ ట్రస్ట్ తరుపున రూ.3 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు గణేశ్, మాజీ కోఆప్షన్ సభ్యుడు రుక్మోద్దీన్, నాయకులు దేవయ్య, వెంకటయ్య, శేఖర్, మాణిక్యరావు, చెన్న గౌడ్, కృష్ణయ్య, శివప్రసాద్, గణేశ్, లింగోజీ, నగేశ్, శ్రీను, రమేశ్, శేఖర్, శ్రీనివాస్‌గౌడ్, కుమార్, యాదగిరి, జగన్ ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

మాడ్గుల, జూలై 18: మండలంలోని ఇర్విన్ గ్రామంలోని అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇర్విన్ వాగు నుంచి ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు గురువారం ఉదయం పట్టుకున్నారు. డ్రైవర్ ఇర్విన్ గ్రామానికి చెందిన మాదసు అనిల్, అదే గ్రామానికి చెందిన ఓనర్ బాతుక కొండల్ యాదవ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నాగ రాజు గౌడ్ తెలిపారు.

చిన్నారి అదృశ్యం

కాజోల్‌సింగ్ (ఫైల్)

కొత్తూరు, జూలై 18: ఇంటి ముందు ఆటకుంటున్న ఓ చిన్నారి అదృశ్యమైంది. ఈ సంఘటన కొత్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని మున్సిపాలిటీ ఎస్సీ వాడలో గురువారం జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం.. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీవాడలో బైండ్ల లక్ష్మయ్య ఇంట్లో మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన తల్లిదండ్రులు సుమిత్రాదేవి, సంజయ్‌సింగ్ అద్దెకు ఉంటున్నారు. అయితే వాళ్ల పెద్దకూతురు కాజోల్ సింగ్ (8) గురువారం ఇంటిముందు ఆడుకుంటుంది. సాయంత్రం 6:30 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు చిన్నారిని ఎత్తుకెళ్లారని స్థానికులు పేర్కొన్నారు.

ఎన్నికలపై విద్యార్థులకు అవగాహన

చేవెళ్లటౌన్, జూలై 18: మాక్ పోలింగ్ ద్వారా విద్యార్థులకు ఎన్నికల పైన అవగాహన కల్పించినట్లు చేవెళ్ల మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తేన వతి తెలిపారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలోని మాడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో మాక్ పోలింగ్ నిర్వహించి, పోలింగ్, ఈవీఎంలు, ఓటింగ్ విధానం, కౌంటింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్కూల్ హెడ్ బాయ్, హెడ్ గల్, క్యాప్టెన్, వైస్ క్యాప్టెన్ పదవులకు 42 మంది విద్యార్థులు నామినేషన్ వేయగా, ముగ్గురి నామినేషన్లను తిరస్కరించినట్లు తెలిపారు. ఆరు గురు విత్‌డ్రా చేసుకోగా పోటీలో నిలిచిన విద్యార్థులకు గుర్తులు కేటాయించి పోలింగ్ నిర్వహించినట్లు చెప్పారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా ఓటు వేశారని తెలిపారు. ఈ మాక్ పోలింగ్‌తో భవిష్యత్‌లో ఓటు హక్కు విలువ తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో సోషల్ డిపార్ట్‌మెంట్ మల్లీశ్వరి, ప్రసన్న కుమారి, శ్రీదేవి, సుధీర, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

నాటిన మొక్కలు తొలగింపు

తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు

మొయినాబాద్, జూలై 18 : మొయినాబాద్ మండల పరిధిలోని హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి, ఓ వెంచర్ ఆనుకుని ఉన్న చిలుకూరు రెవెన్యూలోని ప్రభుత్వ భూమిలో అక్రమంగా నాటిన మొక్కలను గురువారం గ్రామస్తులు తొలగించారు. సురబీ వెంచర్‌లో నివాసం ఉంటున్న వారు ప్రభుత్వ భూమిలో ఎవరి అనుమతి లేకుండా ఎలా నాటుతారని చిలుకూరు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ నాటిని మొక్కలను తొలగించారు. అనంతరం తహసీల్దార్ గౌతంకుమార్‌కు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి పార్కు పేరుతో మొక్కలు నాటారని చెప్పారు. ప్రైవేట్ భూమిలో చేసిన వెంచర్‌లో ప్లాట్లు కొనుగోలు చేసి ప్రభుత్వ భూమిలో వెంచర్‌కు సంబంధించిన పార్కును ఎలా ఏర్పాటు చేసుకుంటారని తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ భూమిలోకి ఎవరిని ప్రవేశించకుండ చర్యలు తీసుకోవాలని చిలుకూరు గ్రామస్తులు కోరారు. ఎవరైనా అక్రమంగా ప్రవేశించడానికి ప్రయత్నం చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హెచ్చరించారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం..

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

ఉప్పరిగూడ రైతు వేదికలో ముఖ్యమంత్రి సందేశాన్ని వింటున్న ఎమ్మెల్యే రంగారెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ తదితరులు

ఇబ్రహీంపట్నంరూరల్, జూలై 18: ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రైతులందరికీ రుణమాఫీ చేసి చూపించామని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. గురువారం ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరిగూడ రైతువేదికలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ కలెక్టర్ ప్రతిమాసింగ్, ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సచివాలయం నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని ముఖ్యమంత్రి సందేశాన్ని విన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు మర్రి నిరంజన్‌రెడ్డి, ప్రవంతి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

చేవెళ్లటౌన్: చేవెళ్ల మండల కేంద్రంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య , రైతులు, అధికార యంత్రాంగం, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హాజరయ్యారు. చేవెళ్ల నియోజకవర్గంలో మొదటి విడుతగా 13,462 మంది రైతులకు రుణమాఫీ కింద రూ. 14, 51,10,757 విడుదల చేశారని తెలిపారు.

కడ్తాల్ మండలంలో 2,695 మంది రైతులకు రుణమాఫీ

కడ్తాల్ : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతుల పంట రుణాలకు సంబంధించిన రుణమాఫీ మొదటి విడుత కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం వివిధ జిల్లాలో రుణమాఫీ పొందిన రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఆగస్టు 15లోగా 2 లక్షల రుణమాఫీ చేస్తామని ఆయన ప్రకటించారు. కడ్తాల్ మండలంలో తొలి విడతలో 2,695 మంది రైతులకు రూ.16,22,15,455 రుణమాఫీ డబ్బులు ఖాతాల్లో జమైనట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్, పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహ, బిచ్చానాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటేశ్, నాయకులు భాస్కర్‌రెడ్డి, బీక్యానాయక్, హన్మానాయక్, జహంగీర్‌అలీ, జహంగీర్‌బాబా, సత్యం, బాల రాజు, యాదయ్య, రాజేందర్‌గౌడ్, రాజేశ్, భానుకిరణ్, లక్ష్మినాయక్, మండల ప్రత్యేకాధికారి రామేశ్వరిదేవి, ఏడీఏ ఆది లక్ష్మీ, ఏవో శ్రీలత, ఎంపీడీవో సుజాత, ఎంపీవో తేజ్‌సింగ్, ఏఈవో రమణ, వందన, అభినవ్‌రెడ్డి, కేదార్‌సింగ్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ కిరణ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ పాల్గొన్నారు.

చౌదర్‌పల్లిలో

యాచారం : మండలంలోని చౌదర్‌పల్లి గ్రామంలోని రైతు వేదికలో రైతు రుణమాఫీపై సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిధుల విడుదల కార్యక్రమాన్ని జిల్లా సాంఘీక సంక్షేమ అధికారిణి, మండల ప్రత్యేకాధికారిణి పద్మజారమణి, జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి, ఎంపీడీవో నరేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, వ్యవసాయాధికారి సందీప్‌కుమార్ వీడియో కాన్ఫరెన్స్ వీక్షించారు. మండలంలో 1854 మంది రైతులకు రూ.10,44,62,835 లక్షలోపు రుణాలను మాఫీ చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

నందిగామలో

నందిగామ : నందిగామ మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం రైతు రుణమాఫీపై సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌ను షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై రైతులతో కలిసి వీక్షించారు.

మొయినాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు లక్ష రుణ మాఫీ చేసినట్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన ప్రసంగాన్ని రైతులు వీక్షించారు. గురువారం వ్యవసాయ శాఖ మొయినాబాద్ రైతు వేదికలో మండల వ్యవస